జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం



శెట్టూరు సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ తలారి రంగయ్య



కార్యక్రమానికి హాజరైన బూత్ కమిటీ సభ్యులు, నాయకులు

- కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య

శెట్టూరు/బ్రహ్మసముద్రం : అభివృద్ధి, సంక్షేమం జగనన్నతోనే సాధ్య మని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, నియోజవర్గ పరిశీలకుడు ప్రసాద్ రెడ్డి, నాయకులు ఉమామహేశ్వరనాయుడు అన్నారు. శనివారం శెట్టూరు, కుందుర్పి, బ్రహ్మసముద్రం మండలాల్లో 'మా బూత్ సిద్ధం – మేమంతా సిద్ధం' కార్యక్రమాలు నిర్వహించారు. శెట్టూరులో తలారి రంగయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో అందరం సమన్వయంతో పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఏఅవసరం వచ్చినా ఒక్క ఫోన్ కాల్ చేయండి.. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ఉమామహేశ్వరనాయుడు మాట్లాడుతూ కాంట్రాక్టులు చేసి దోచుకున్న వ్యక్తి కళ్యాణదుర్గం అభివృద్ధి చేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. 20 ఏళ్లపాటు ప్రభుత్వ ఉన్నతోద్యోగంలో ఉండి, ప్రజా సేవకు అంకితమైన తలారి రంగయ్య కూడా ఎమ్మెల్యేగా నిజాయతీగా సేవలందిస్తారన్నారు. దోపిడీ చేయడానికి వచ్చిన అమిలినేనిని కళ్యాణదుర్గం నుంచి సాగనంపుదామన్నారు. **శెట్టూరులో** పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, నాయకులు దొణస్వామి, నాయకురాలు చందన శివాజీ, మార్కెట్ యార్డ్ చైర్మన్ తిమ్మరాజమ్మ, జెడ్పీటీసీ మంజునాథ, ఎంపీపీ లక్ష్మీదేవి, కన్వీనర్లు తిమ్మరాజు, శివన్న యాదవ్, వైస్ ఎంపీపీలు చెవుల కిష్టప్ప, ముత్యాలు, నాయకులు ఎమ్మెస్ రాయుడు, తిప్పేస్వామి, హరినాథ రెడ్డి, బొమ్మజ్జి రమేష్, వీరాంజనేయులు, రామాంజనేయులు, మహాబలి, మాజీ ఎంపీపీ రామభీమప్ప, సర్పంచ్‌లు సత్యనారాయణ రెడ్డి, ప్రకాష్, నాగరాజు, గంగన్న, పాలయ్య, ఈరన్న, విరుపాక్షి, ఎంపీటీసీ నరసింహులు, బీటీ ప్రకాష్, నాయకులు సుధాకర్, టైలర్ వన్నూరుస్వామి, లింగప్ప, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు. **బ్రహ్మసముద్రంలోని** సర్పంచ్ డ్రిప్ ఫ్యాక్టరీలో మండల కన్వీనర్ బసవరాజు అధ్యక్షతన బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రామాంజనేయులు, వీరశైవ లింగాయత్ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి అశోక్ రెడ్డి , వైఎస్సార్‌సీపీ నాయకులు గంగాధరప్ప , ఆంజనేయులు, రేవన్న, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారా యణ, రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి , తలారి సత్తి, శ్రీకాంత్ రెడ్డి, పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి , సర్పంచులు పూజ , శెట్టిగారి మంజునాథ, తలారి గోవిందప్ప, రామ్మోహన్, రంగప్ప , ఎంపీటీసీలు బుసప్ప, నరసింహ , తిప్పేస్వామి పాల్గొన్నారు.

కుందుర్పిమండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ రాధస్వామి, ఎంపీపీ కమలమ్మ, మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, వాల్మీకి డైరెక్టర్ పాలక్ష్మి, వైస్ ఎంపీపీలు భీమిరెడ్డి, శ్రీలక్ష్మి, బండమీదపల్లి సొసైటీ అధ్యక్షుడు వన్నూరురెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, నాయకులు చందన శివాజీ, సర్పంచ్ మరుటేశ్వరి, అతహుల్లా, జగన్, ఓబన్న, బొమ్మయ్య, హను మంతరాయుడు, విజయ్, ఎంపీటీసీలు గంగమ్మ, ఈరన్న, బసవరాజు, కవిత, నాయకులు నాగ రాజు, మర్చంట్ గోపాల్, రామూర్తి, పెద్ద ఓబులేషు, ఆర్‌ఎంపీ వెంకటేశులు, పెద్ద రాజు పాల్గొన్నారు.

నేడు మేము సిద్ధం– మా బూత్ సిద్ధం

కంబదూరు: మండల కేంద్రానికి ఆదివారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య రానున్నట్లు పార్టీ మండల కన్వీనర్ బాలరాజు యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. జెడ్పీహెచ్‌ఎస్ పక్కనున్న సుధీర్ వ్యవసాయ తోటలో మధ్యాహ్నం 3 గంటలకు మేము సిద్ధం– మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా బూత్ కమిటీ సభ్యుల సమావేశం ఉంటుందన్నారు.

ఆశీర్వదించండి..రైతాంగాన్ని ఆదుకుంటాం



ముద్దలాపురంలో విశ్వేశ్వర రెడ్డికి, శంకరనారాయణకు హారతి పట్టి స్వాగతం పలుకుతున్న దృశ్యం



ముద్దలాపురంలో వృద్ధురాలికి సంక్షేమ బ్రోచర్ అందిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు విశ్వేశ్వర రెడ్డి, శంకర నారాయణ

- ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు విశ్వేశ్వరరెడ్డి, శంకరనారాయణ

కూడేరు: తాము అధికారంలోకొస్తే ఏటా హంద్రీ నీవా కాలువ ద్వారా చెరువులకు శాశ్వతంగా నీరు విడుదలయ్యేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు విశ్వేశ్వరరెడ్డి, శంకరనారాయణ తెలిపారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ముద్దలాపురం, ఇప్పేరు చెరువులకు నీరు విడుదల చేయించి, రైతాంగాన్ని ఆదుకుంటామని తెలిపారు. శనివారం ముద్దలాపురంలో ఎన్నికల ప్రచా రం చేశారు. వై. విశ్వేశ్వర రెడ్డి, శంకరనారాయణ గ్రామంలోకి రాగానే పార్టీ నేతలు, స్థానిక ప్రజలు పూల వర్షం కురిపించారు. తొలుత రామాలయంలో పూజలనంతరం ఇంటింటా ప్రచారం చేశారు.

టీడీపీ మాయమాటలకు మోసపోవద్దు..

విశ్వేశ్వర రెడ్డి, శంకరనారాయణ మాట్లాడుతూ టీడీపీ నేతలు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకొస్తేనే సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కొనసాగుతాయన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇంటింటికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చిన విషయాన్ని వారు గుర్తు చేశారు. మీరంతా వైఎస్సార్ సీపీని మరో మారు ఆదరించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రిని చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు తుప్పటి అశ్విని, వైస్ ఎంపీపీలు సుబ్బమ్మ,దేవ, సర్పంచులు ధనుంజయ్య, రామాంజనేయులు, ఓబుళమ్మ, చంద్రశేఖర్, కోఆప్షన్ సభ్యుడు సర్దార్ వలి, పార్టీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, నేతలు సీపీ వీరన్న, ఎర్రిస్వామి, హరినాథ్, వెంకటరాముడు, మధు, మేఘనాథ్ రెడ్డి,ఓబిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, మహానందరెడ్డి, దేవేంద్ర, సంగప్ప, శంకర్ నాయక్, గంగాధర్, మదన్ మోహన్ రెడ్డి, సత్యనారాయణ, శివలాల్ రెడ్డి, మంజునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కూటమి కూలడం ఖాయం

టీడీపీ ఎన్ని కుట్రలు..కుతంత్రాలు చేసినా త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనానికి టీడీపీ కూటమి కుప్పకూలడం ఖాయమని వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వర రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ముద్దలాపురంలో వారు విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు సొంతంగా గెలిచే సత్తా లేక జనసేన, బీజేపీతో జతకట్టాడన్నారు. అయినా ఓటమి భయం పట్టుకుని వైఎస్ కుటుంబంలో చిచ్చు పెట్టి లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. తన హయాంలో మేలు చేశాను.. ఓట్లు వేయండని ప్రజలను అడిగే దమ్ము చంద్రబాబుకు లేదన్నారు. అసత్యాలతో ఎల్లో మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసినంత మాత్రాన ప్రజలు నమ్మరన్నారు. చంద్రబాబు మాయ మాటలు, గిమ్మిక్కులు చూసి 2019లో ప్రజలు బాబును ఇంటికి పంపారన్నారు. ఈసారి కూడా కుప్పంతో సహా అన్ని స్థానాల్లోనూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

పేదల జీవితాల్లో పారిశ్రామిక వెలుగులు



డీహీరేహాళ్ మండలం అడిగిలిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టుగోవిందరెడ్డి, నాయకులు



గుమ్మఘట్ట మండలం ఎస్.కొత్తపల్లిలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ

- రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం (డి హీరేహాళ్): కర్ణాటక సరిహద్దులో ఉన్న రాయదుర్గాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్ది, పేదల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. శనివారం డీహీరేహాళ్ మండలంలోని కొత్త, పాత అడిగిలి, బాదనహాళ్, కాదలూరు, దొడగట్ట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన రోడ్ షోలో మెట్టు మాట్లాడారు. హంద్రీ–నీవా ద్వారా జీడిపల్లికి చేరే కృష్ణ జలాలను బీటీ ప్రాజెక్టుకు తీసుకొచ్చి తద్వారా నియోజకవర్గంలోని మెజార్టీ చెరువులు నింపేలా చర్యలు చేపడతామన్నారు. హెచ్ఎల్‌సీ ఆయకట్టు కలుపుకొని లక్ష ఎకరాల్లో సాగు నీటి రంగం విస్తరించేలా కృషి చేస్తామన్నారు.

కాలవ అభివృద్ధి కాగితాల్లోనే...

టీడీపీ అభ్యర్థి కాలవ చెప్పే అభివృద్ధి కాగితాల్లో తప్ప.. ఆచరణలో లేదని మెట్టు గోవిందరెడ్డి విమర్శించారు. టీడీపీ నాయకులు చెప్పే మోసపూరిత వాగ్దానాలు నమ్మి మోసపోవద్దన్నారు. నియోజకవర్గంలో సుమారు 30 వేల ఎకరాల్లో బీడు భూముల్లో సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు కసరత్తు పూర్తి చేశామన్నారు.రాయదుర్గం టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు చేసిన ద్రోహానికి వచ్చే ఎన్నికల్లోనూ చిత్తుగా ఓడించి, అనంతపురానికి సాగనంపాలని పిలుపునిచ్చా రు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వన్నూర్‌స్వామి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్ నాయక్, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవీంద్రనాథ్‌రెడ్డి, ముఖ్య నాయకులు కాదలూరు హనుమంతరెడ్డి, మురడి పద్మనాభరెడ్డి, సోములాపురం సుదర్శనరెడ్డి, జాజరకల్లు శ్రీనివాసరెడ్డి, ఓబుళాపురం మల్లికార్జున, పులకుర్తి చంద్ర, తొండె వెంకటేశులు, కల్యం సురేష్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ తెలిపారు. శనివారం మండలంలోని భూపసముద్రం, ఎర్రంపల్లి, ఎస్.కొత్తపల్లి, దేవరెడ్డిపల్లి, మారెంపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మాట్లాడుతూ 14 ఏళ్లపాటు సీఎంగా పనిచేశానని గొప్పలు చెప్పుకునే చంద్రబాబు.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల మేనిఫెస్టోను కాపీ కొట్టాడన్నారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రం కరువు కాటకాలతో అల్లాడిపోయిందన్నారు. పల్లెల ముంగిటకే ప్రజాపాలన తెచ్చిన ఘనత వైఎస్ జగన్‌దన్నారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు వేస్తే రాష్ట్రం మరో 20 ఏళ్లు వెనక్కిపోతుందన్నారు. రాయదుర్గం పరిశీలకులు వీరాంజినేయులు,వైఎస్సార్‌సీపీ రైతు విభాగంరాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి, ఎంపీపీ భవాని, సర్పంచులు అనిల్‌కుమార్, ఉమేష్, రమేష్, రాజేష్, ఎంపీటీసీ ఈరన్న, గోవింద, నాయకులు కాపు రామిరెడ్డి, ఆర్టీ లక్ష్మీ కాంతరెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణ రెడ్డి, గోనబావి ప్రతాప్‌రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవింద, పోరాళ్ల శివ, బేలోడు రామాంజనేయులు, కేఎం రాజు, గొల్లవెంకటేశులు, పూసల రుద్రప్ప, శ్రీపతి, రామిరెడ్డి, సిద్దప్ప, శివకుమార్, ఈరన్న, శ్రీపతి, హేమారెడ్డి, గోవిందప్ప, పూలకుంట సుధాకర్‌రెడ్డి, స్వామి, వెంకటేశులు, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేశవ్..ఉరవకొండ అభివృద్ధికి నువ్వేం చేశావ్!

- టీడీపీ హయాంలో నీటి సమస్య గుర్తుకు రాలేదా?
- ఎమ్మెల్యే కేశవ్‌పై విరుచుకుపడిన నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ బెస్త రమణ



విలేకరులతో మాట్లాడుతున్న నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎన్నికల ఇన్‌చార్జ్ బెస్త రమణ

ఉరవకొండ: కేశవ్.. పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీలోనే కొనసాగుతున్నావు.. ఎన్నో పదవులు అనుభవించావు.. నియోజకవర్గ అభివృద్ధికి నువ్వేం చేశావో చెప్పే ధైర్యముందా? అని ఎమ్మెల్యే పయ్యావులపై వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ బెస్త రమణ ప్రశ్నించారు. ఇన్నేళ్లలో ఉరవకొండ తాగునీటి సమస్య గుర్తుకు రాలేదా అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం ఉరవకొండ వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్యే కేశవ్ తాగునీటి సమస్యపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, చేసిన విమర్శలను బెస్త రమణ ఖండించారు. నేరుగా ఎమ్మెల్యేకు పలు ప్రశ్నలు సంధించారు. కేశవ్..నీ స్వగ్రామం కొకుంట్లలలో స్వర్గీయ తారక రామారావు చేతుల మీదుగా పేదలకు పంపిణీ చేసిన భూములను కోర్టుకు వెళ్లి బలవంతగా పేదల నుంచి లాక్కుంది మీరు కాదా? అని ప్రశ్నించారు. ఎన్టీ రామారావు హంద్రీనీవా ప్రాజెక్టును 40 టీఎంసీలుగా మారిస్తే, చంద్రబాబు సీఎం కాగానే ఎన్టీఆర్ పేరు ఉండకూడదన్న ఉద్దేశంతో 5 టీఎంసీలకు కుదించారని గుర్తు చేశారు. రామారావు సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తే.. చంద్రబాబు ఇంటింటికీ బెల్టుషాపులు పెట్టాడన్నారు. నియోజకవర్గ ప్రజలు నిన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే వారికి అందుబాటులో లేకుండా చంద్రబాబుతో కలిసి అమరావతి భూములు కొనుగోలు చేసి వ్యాపారాలు చేశావన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి ఎంత ఖర్చు పెట్టావో చెప్పే దమ్ము ఉందా?

టీడీపీ హయాంలో నువ్వు నియోజకవర్గానికి ఎంత ఖర్చుపెట్టావో చెప్పే దమ్ము నీకు ఉందా.. ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ హయాంలో నియోజకవర్గానికి రూ.4 వేల కోట్లతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని బెస్త రమణ అన్నారు. గెలిచినా, ఓడినా నిత్యం ప్రజల్లోనే ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధికి విశ్వేశ్వరరెడ్డి కృషి చేశారన్నారు. కేశవ్.. నీకూ విశ్వేశ్వరరెడ్డికి త్వరలో జరగబోవు ఎన్నికలు పెత్తందారులు, పేదలకు జరుగుతున్న ఎన్నికలన్నారు. ఉరవకొండలో నీటి సమస్య పరిష్కరించేందుకు విశ్వేశ్వరరెడ్డి సీఎంతో పాటు ఆర్‌డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజనీర్లతో ఎన్నో దఫాలు చర్చించారన్నారు. ఉదిరిపికొండ నుంచి ఉరవకొండ వరకు తాగునీటి పైప్ లైన్ పనులు మంజూరు చేయించి, నిధులు కూడా మంజూరు చేయించారన్నారు. మరో రెండు నెలల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కాగానే పనులు పూర్తి చేసి ఉరవకొండకు శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కరిస్తారన్నారు. రాష్ట్రానికి సీఎంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నిక కావడం చారిత్రాత్మక అవసరమని, ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధికి విశ్వేశ్వరరెడ్డి ఎమ్మెల్యేగా గెలవడం ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు రాకెట్ల అశోక్, ఐటీ వింగ్ అధ్యక్షులు సత్యంరెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

గ్రామాల్లో ఇంటింటా ప్రచారం



ఉడేగోళంలో ప్రచారం చేస్తున్న నాయకులు

రాయదుర్గం రూరల్: మండలంలోని ఆయతపల్లి, 74 ఉడేగోళం గ్రామాల్లో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, జెడ్పీటీసీ హొన్నె మల్లికార్జున, బోర్ వెల్ నాగిరెడ్డి తో కలిసి యువనాయకుడు మెట్టు విశ్వనాథరెడ్డి శనివారం ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు దిలావర్ బాష, రేకులకుంట శివారెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు భీమన్న, ఉపసర్పంచ్ రామకృష్ణారెడ్డి, మహానంది, మంజునాథ, జీఎం మంజునాథ, అప్పాజి, టెంకాయల మల్లికార్జున, ఉలుగప్ప, గోవిందప్ప, కిష్టప్ప, మల్లికార్జున, మద్దానప్ప, అమరేష్ ,చంద్ర, పాలయ్య, గంగాధర, తదితరులు పాల్గొన్నారు.

ఆవులెన్నలో ఎన్నికల ప్రచారం

బెళుగుప్ప: ఆవులెన్నలో వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామాంజనేయులు, వైస్ ఎంపీపీ పుష్పావతి శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, రాష్ట్ర నాయకులు త్రిలోక్‌రెడ్డి, సహకార సంఘాల అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాస్, మండల నాయకులు వేణుగోపాల్, ఆవులెన్న శ్రీనివాసులు, ఆంజనేయులు, గొల్ల తిప్పయ్య, విశ్వనాథ్, రమేష్ పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



కొలగానహాళ్లిలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు, డీఎస్పీ శ్రీనివాసులు

బొమ్మనహాళ్:గ్రామాల్లో శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని డీఎస్పీ శ్రీనివాసులు హెచ్చరించారు. శనివారం మండలంలోని శ్రీధరఘట్ట, కొలగానహాళ్లి, దేవగిరి, ఉంతకల్లు, నేమకల్లు గ్రామాల్లో బీఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిచారు. డీఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ భారీ బందోబస్తు ఏర్పాటు చేసిందన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాయదుర్గం రూరల్ సీఐ ప్రసాద్, ఎస్ఐ శ్రీనివాసులు, బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్లు మనోజ్ కుమార్, రాజన్ త్యాగి, కుల్దీప్ సింగ్ రాథోడ్, సిబ్బంది పాల్గొన్నారు.

పోటాపోటీగా బహిరంగ వేలం

కూడేరు: కూడేరులో ప్రసిద్ధిగాంచిన శివపార్వతుల జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయం వద్ద పూజా సామగ్రి విక్రయ దుకాణం, సప్లయర్స్ సామాన్లు అద్దె దుకాణం ఏర్పాటుకు బహిరంగ వేలం వేశారు. శనివారం దేవదాయశాఖ పర్యవేక్షణాధికారి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం వేశారు. లక్ష్మీనరసమ్మ అనే మహిళ రూ.2.85 లక్షలకు పూజా సామగ్రి దుకాణాన్ని దక్కించుకుంది. వీజీ విఖ్యాత్ అనే వ్యక్తి రూ.1.05లక్షకు సప్లయర్స్ దుకాణాన్ని దక్కించుకున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమేష్ బాబు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఆర్.కిష్టప్ప, సభ్యులు మెకానిక్ శంకర్ రెడ్డి, సంగప్ప, శ్రీకాంత్, అలివేలమ్మ, శ్రీనివాసులు, పద్మావతి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అంజన్నకు అభిషేకం



అలంకరణలో అంజన్న

బొమ్మనహాళ్: నేమకల్లు అంజన్నకు శనివారం అభిషేకం చేశారు. స్వామి మూలవిరాట్‌ను పట్టువస్త్రాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు.వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

వస్తువుల నాణ్యతపై అవగాహన అవసరం

శెట్టూరు: వస్తువుల నాణ్యతపై వినియోగదారులకు అవగాహన ఉండాలని కేజీబీవీ ఎస్ఓ లలిత అన్నారు. శనివారం పాఠశాలలో స్టాండర్డ్ క్లబ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థినులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి, బహుమతులు అందించారు. కార్యక్రమంలో మెంటార్ వరలక్ష్మి, ఎక్స్‌టర్నల్ మెంటార్ సుబ్బరత్నమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు 14న తుది గడువు

వజ్రకరూరు: ఈనెల 14లోపు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ మహమ్మద్ రఫీ తెలిపారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఈవిషయాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

వజ్రకరూరు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ మహమ్మద్ రఫీ, ఎంపీడీఓ విజయలలిత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్నికల నియమావళి, పోలింగ్ స్టేషన్లు, సమస్యాత్మక గ్రామాలు, సౌకర్యాల తదితర అంశాలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ నరేష్, సెక్టోరియల్ అధికారులు, రూట్‌అధికారులు, జోనల్ అధికారులు పాల్గొన్నారు.

గడువులోపు రెన్యూవల్ చేసుకోవాలి

కూడేరు: క్రాప్‌లోన్ తీసుకున్న ఏడాదిలోపే రెన్యూవల్ చేసుకుంటేనే ప్రభుత్వం నుంచి అందే సబ్సిడీ, ఇతర లబ్ధి చేకూరుతుందని స్టేట్ బ్యాంక్ మేనేజర్ నాగరాజు, ఫీల్డ్ ఆఫీసర్ గోపీకృష్ణ శనివారం తెలిపారు. ఈ నెల 24 నుంచి క్రాప్‌లోన్ రెన్యూవల్ ప్రారంభమవుతుందన్నారు. వడ్డీ మాత్రమే చెల్లించాలన్నారు. ఈ నెల 12లోపు గ్రామాల్లోని రైతుల వద్దకు బ్యాంకు సిబ్బంది వచ్చి డాక్యుమెంట్లు, సంతకాలు సేకరిస్తారన్నారు.

ఎంపీటీసీ–2 ఆకుల గంగప్ప మృతి

కంబదూరు: మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ–2 ఆకుల గంగప్ప (75) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. మృతుడికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, మండల కన్వీనర్ బాలరాజు, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు నీలి శంకరప్ప, మహిళా నాయకురాలు చందన శివాజీ, ఎంపీటీసీలు మీసేవ కుమార్, మల్లేష్, సోమశేఖర్ గంగప్ప మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతునికి కుటుంబానికి గోవిందప్ప రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు.

కలగళ్లలో చోరీ

కూడేరు: మండలంలోని కలగళ్లలో కుళ్లాయి స్వామి ఇంట్లో శనివారం వేకువ జామున చోరీ జరిగింది. బీరువాలో ఉన్న 28 గ్రాముల బంగారు, 34 తు లాల వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సీఐ శివరాముడు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేసవి జాగ్రత్తలు తీసుకోవాలి



కృష్ణాపురంలో ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

బొమ్మనహాళ్: వడదెబ్బను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయ పరిస్థితులు తలెత్తుతాయని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని పీహెచ్‌సీ వైద్యురాలు గీతాభార్గవి తెలిపారు. శనివారం కృష్ణాపురం గ్రామంలో వడదెబ్బ, సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త వెంకటరమణ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో రెండు కుటుంబాలు చేరిక

శెట్టూరు: మండలంలోని గంటయ్యదొడ్డికి చెందిన రెండు కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి శనివారం చేరాయి. బోయ గోపాల్, వడ్డే వీరేష్ పార్టీలోకి చేరగా, వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, నాయకులు ఉమామహేశ్వర నాయుడు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి



నూతన కలెక్టర్ వినోద్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఆర్‌ఓ కరుణకుమారి

అనంతపురం అర్బన్: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.వినోద్ కుమార్‌ను నియో జకవర్గాల రిటర్నింగ్ అధికారులు శనివారం ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు గుంతకల్లు ఆర్‌ఓ వి.శ్రీనివాసులురెడ్డి, రాయదుర్గం ఆర్‌ఓ కరుణకుమారి, తాడిపత్రి ఆర్‌ఓ రాంభూపాల్‌రెడ్డి పూలమొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. విమర్శలకు తావ్వికుండా ఎన్నికల విధులు జాగ్రత్తగా నిర్వర్తించాలని ఆర్‌ఓలకు సూచించారు.

జూదరుల అరెస్ట్

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని తిమ్మసముద్రం సమీపంలో పది మంది జూదరులను రూరల్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. వారి నుంచి రూ.10,670 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ చంద్రశేఖర్ తెలిపారు.

కర్ణాటక మద్యం పట్టివేత

కంబదూరు:మండలంలోని ఓబుగానిపల్లిలో గుట్టుగా కర్ణాటక మద్యాన్ని విక్రయిస్తున్న గురుస్వామిని అదుపులోకి తీసుకొని అతని నుంచి 57 కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఆంజనేయులు శనివారం తెలిపారు. **కణేకల్లు:** మండలంలోని గెనిగెర గ్రామానికి ద్విచక్రవాహనంపై కర్ణాటక మద్యం తరలిస్తుండగా సెబ్ సీఐ మురళీ కిషోర్, ఎస్ఐ ప్రసాద్‌రావు స్వాధీనం చేసుకున్నారు. కర్ణాటకలోని బళ్లారి నుంచి ధనుంజయ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై 67 మద్యం బాటిళ్లు తెస్తుండగా, స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఎంపీడీఓ కార్యాలయ ఏఓ ఆకస్మిక మృతి

కణేకల్లు: ఎంపీడీఓ కార్యాలయంలో ఏఓగా పని చేస్తున్న గంగావతి (62) అనారోగ్యంతో శనివారం మృతిచెందింది. రెండేళ్ల నుంచి ఈమె ఇక్కడ ఏఓగా పని చేస్తున్నారు. అనారోగ్యంతో ఈనెల 1 నుంచి బెంగళూరులోని సెయింట్‌జాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఎంపీడీఓ గూడెన్న, తహసీల్దార్ ఇంది రారాణి, సిబ్బంది హనుమంతప్ప, అమర్‌నాథ్, ఎస్‌టీఓ చల్లకిశోర్, ఎంఈఓ లక్ష్మన్న, భవానీశంకర్ సంతాపం తెలియజేశారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా



బొమ్మనహాళ్ మండలం గోవిందవాడ పంచాయతీ కార్యదర్శికి రాజీనామా లేఖలు అందిస్తున్న వలంటీర్లు

బొమ్మనహాళ్: మండలంలో 32 మంది వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. వారిలో శ్రీధరఘట్ట సచివాలయం నుంచి కాశీనాథ్, డి. ధనుంజయ, కె. ధనుంజయ, గీతామహాలక్ష్మి, ప్రకాష్, హుసేన్‌సాబ్, శిల్పా, కృపమ్మ, నిఖిల, హనుమంతు , గోవిందవాడ–1 గ్రామ సచివాలయం నుంచి సుధాకర్, ధనుంజయ, బసవరాజు, సురేంద్ర, జి.వన్నూరుస్వామి, ప్రభావతి, హెచ్.హరి, ఆర్.వన్నూరుస్వామి, టి.సోనియా, ఐ.నిర్మలత, పి. రేష్మా, పి.ఉలిగమ్మ, జి.రాజు, జి.యన్నప్ప, ఎం.సిదార్థ, ఎం. శ్రీరాములు, శాంతల, సునీల్‌కుమార్, జి.రవి, భాస్కర్‌నాయుడు రాజీనామా చేశారు. శనివారం ఆయా పంచాయతీ కార్యదర్శులకు రాజీనామా లేఖలు అందించారు. **ఉరవకొండ:** మండలంలోని నెరిమెట్ల గ్రామ వలంటీర్లు 12 మంది, మోపిడి గ్రామ వలంటీర్లు ఏడుగురు శనివారం రాజీనామా చేశారు. రాజీనామా లేఖలను ఎంపీడీఓ అమృతరాజ్‌కు అందించారు. **వజ్రకరూరు:** మండలంలోని వెంకటాంపల్లిపెద్ద తండా (రూపానాయక్ తండా) గ్రామానికి చెందిన 12 మంది వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. వలంటీర్లు నాగరాజునాయక్, రాంకోత్‌నాయక్, శివానాయక్, అంబ్రునాయక్, కి శోర్‌నాయక్, గోపినాయక్, సూర్యనాయక్, రేణుక, విజయలక్ష్మి, పార్వతి, మీనాక్షి, లక్ష్మి రాజీమానా చేశారు. **బెళుగుప్ప:** మండల పరిధిలో మొత్తం 27 మంది వలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపీడీఓ సుబ్బరాజు తెలిపారు. రామసాగరం, ఎర్రగుడి వలంటీర్లు రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శులు గోపాల్, శమంతకమణికి అందించారు.

వాల్మీకి మహర్షి విగ్రహం ధ్వంసం

వజ్రకరూరు: మండలంలోని కొనకొండ్లలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు విగ్రహాన్ని ధ్వంసం చేశారన్నారు. గ్రామస్తులు బోయ హనుమన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.